GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 33 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం : అక్టోబర్-03-2024 | పేజీలు : 3

బాపూజీకి నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము

టి మీడియా, సెప్టెంబర్ 2,న్యూఢిల్లీ గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదిముర్ము గాంధీజికి నివాళులర్పించారు. బుధవారం బాపూజీ 155వ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ముర్ము దేశ రాజధాని ఢిల్లీలో రాజ్‌ఘాట్‌కి చేరుకుని గాంధీజి సమాధి వద్ద ఆయనకు నివాళులర్పించారు. అలాగే ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకర్ కూడా గాంధీజికి నివాళులర్పించారు.మహాత్మాగాంధీజీ అక్టోబర్ 2, 1869లో గుజరాత్‌లోని పోర్‌బందర్ పట్టణంలో జన్మించారు. మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా అహింసా మార్గంలో స్వాతంత్ర్యోద్యమాన్ని నడిపారు. ఈయన చేసిన పోరాటంతోనే 1947లో భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చింది. భారతదేశ రెండవ ప్రధానిగా పనిచేసిన లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి కూడా. ఆయన 1904లో ఉత్తరప్రదేశ్‌లో జన్మించారు. 1964 నుంచి 1966 వరకు ప్రధానిగా ఉన్నారు. ఈయన జనవరి 11న తాష్కెంట్‌లో మరణించారు.

కాకరేపుతున్న మూసీ సుందరీకరణ

-ఓవైపు కూల్చివేతలు మరోవైపు నిరసనలు

టీ మీడియా, అక్టోబర్ 2,హైదరాబాద్: మూసీ సుందరీకరణ తెలంగాణలో రాజకీయ మంటలు రేపుతోంది. సుందరీకరణ చేసి తీరుతామని అధికార పార్టీ కుండబద్ధలు కొట్టి చెప్తుంటే.. పేద, మధ్య తరగతి ప్రజల ఇళ్లు కూల్చి ఎలా ముందుకు వెళ్తారో తాము చూస్తామంటూ విపక్షాలు సవాల్ విసురుతున్నాయి.మూసీ సుందరీకరణ.. తెలంగాణ రాజకీయాల్లో కాక రేపిన అంశం. కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ గా మారిపోయింది ఈ ఇష్యూ. నార్సింగి టు నాగోల్. 55 కిలోమీటర్ల మేర రూపురేఖలు మార్చి కమర్షియల్ హబ్‌గా మార్చుతామని అంటోంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ క్రమంలో ఆక్రమణలను తొలగించేందుకు సిద్ధమైంది. సుందరీకరణ పనుల్లో భాగంగా చాదర్‌ఘాట్ మూసీ పరిధిలో నదీ గర్భంలో ఉన్న ఇండ్లను అధికారులు కూల్చివేస్తున్నారు. ఇక్కడ ఉన్న 140 నిర్వాసిత కుటుంబాలను చంచల్‌గూడ డబుల్ బెడ్ రూమ్ అపార్ట్‌మెంట్లలోకి తరలించారు..అయితే సర్కారు చర్యలపై ప్రతిపక్షాలు కన్నెర్ర చేస్తున్నాయి. ఇది అభివృద్ధినా? పేదలను రోడ్డు మీద వేయడమా అని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. అది బ్యూటిఫికేషన్ కాదు.. లూటిఫికేషన్ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. గురువారంఎల్ బి నగర్‌లో పర్యటిస్తా.. ఎవరో అడ్డుకుంటారో చూస్తా అంటూ సవాల్ విసిరారు. మూసీ ప్రక్షాళన విషయంలో ప్రభుత్వ చర్యలను విపక్షాలు తప్పుబడుతున్నాయి. అది బ్యూటిఫికేషన్ కాదు.. లూటిఫికేషన్ అంటున్నారు బీఆర్ఎస్ వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మూసీ ప్రాజెక్టు రాహుల్ డైరెక్షన్‌లో నడుస్తుందన్నారు. కర్ణాటక సీఎం స్కాంలో ఇరుకున్నారు. అక్కడ డిప్యూటీ సీఎం డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే తెలంగాణ నుంచి బంగారు బాతుగా మూసీ ప్రాజెక్టును ఎంచుకున్నారని విమర్శించారు. కూల్చివేతల గందరగోళ వాతావరణంతో తెలంగాణలో పండుగ సందడే లేకుండా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.మూసీ ప్రాజెక్ట్‌పై మా విజన్ ఏంటనేది.. రెండు, మూడు రోజుల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామంటున్న కేటీఆర్, ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రభుత్వం దగ్గర డీపీఆర్ కూడా లేదంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కేసీఆర్ గతంలో 3 గంటల ప్రజెంటేషన్ ఇచ్చారు. మూసీపై ప్రభుత్వం 3 నిమిషాల వివరణ ఇవ్వగలదా? అని ప్రశ్నిస్తున్నారు. అయితే మూసీ విషయంలో రాహుల్‌గాంధీని లాగడమెందుకు?

మిగతా 3లో..

స్వచ్ఛ భారత్‌కు పదేళ్లు

-ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసలు

టి మీడియా, అక్టోబర్ 2,ఢిల్లీ :గాంధీ జయంతి. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా గాంధీజికి ప్రత్యేక నివాళులుఅర్పించరు . అక్టోబర్ 2తో స్వచ్ఛ భారత్ అభియాన్‌కు 10 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఢిల్లీ నుంచి కోట్లాది మంది భారతీయులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. మహాత్మా గాంధీ కలలుగన్న పరిశుభ్ర భారతావనిని సాధించడమే లక్ష్యంగా.. గాంధీ జయంతి. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా గాంధీజికి ప్రత్యేక నివాళులు అర్పించరు అక్టోబర్ 2తో స్వచ్ఛ భారత్ అభియాన్‌కు 10 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఢిల్లీ నుంచి కోట్లాది మంది భారతీయులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. నేడు గాంధీ జయంతి. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా గాంధీజికి ప్రత్యేక నివాళులు అర్పిస్తున్నారు. అక్టోబర్ 2తో స్వచ్ఛ భారత్ అభియాన్‌కు 10 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఢిల్లీ నుంచి కోట్లాది మంది భారతీయులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.మహాత్మా గాంధీ కలలుగన్న పరిశుభ్ర భారతావనిని సాధించడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని గాంధీ జయంతి సందర్భంగా 2014, అక్టోబర్ 2న ప్రధాని మోదీ స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. అయితే స్వచ్ఛ భారత్ మిషన్ నేటితో పదేళ్లు పూర్తి చేసుకుంది.మహాత్మా గాంధీ కలలుగన్న పరిశుభ్ర భారతావనిని సాధించడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని గాంధీ జయంతి సందర్భంగా 2014, అక్టోబర్ 2న ప్రధాని మోదీ స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. అయితే స్వచ్ఛ భారత్ మిషన్ నేటితో పదేళ్లు పూర్తి చేసుకుంది.స్వచ్ఛ భారత్ అభియాన్ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు ప్రధాని ప్రశంసించారు. ఈ ఉద్యమం విజయవంతం కావడానికి కృషి చేసిన వారందరికీ నా వందనాలు" అని సోషల్ మీడియా హ్యాండిల్‌లో పోస్ట్ చేశారు. అయితే స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత విషయంలో ఎన్నో విజయాలు సాధించామని, దేశంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛభారత్‌ను స్వాగతించి వారి వారి పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేందుకు ఎంతో కృషి చేశారన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి ఎంతో మద్దతు ఇచ్చారని ప్రశంసించారు.స్వచ్ఛ భారత్ అభియాన్ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు ప్రధాని ప్రశంసించారు. ఈ ఉద్యమం విజయవంతం కావడానికి కృషి చేసిన వారందరికీ నా వందనాలు" అని సోషల్ మీడియా హ్యాండిల్‌లో పోస్ట్ చేశారు. అయితే స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత విషయంలో ఎన్నో విజయాలు సాధించామని, దేశంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛభారత్‌ను స్వాగతించి వారి వారి పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేందుకు ఎంతో కృషి చేశారన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి ఎంతో మద్దతు ఇచ్చారని ప్రశంసించారు.అయితే స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రారంభించి 10 ఏళ్లు పూర్తవుతుండగా, నేడు గాంధీ జయంతి నేపథ్యంలో చిన్నారులతో కలిసి ప్రధాని మోదీ స్వచ్ఛతా కార్యక్రమాన్ని చేపట్టారు. మీ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అభ్యర్థించారు.అయితే స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రారంభించి 10 ఏళ్లు పూర్తవుతుండగా, నేడు గాంధీ జయంతి నేపథ్యంలో చిన్నారులతో కలిసి ప్రధాని మోదీ స్వచ్ఛతా కార్యక్రమాన్ని చేపట్టారు. మీ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అభ్యర్థించారు.ఈ చర్య స్వచ్ఛ భారత్ స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమం గత దశాబ్దంలో భారతదేశం సాధించిన పరిశుభ్రత విజయాలను మోడీ తెలియజేశారు.ఈ చర్య స్వచ్ఛ భారత్ స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమం గత దశాబ్దంలో భారతదేశం సాధించిన పరిశుభ్రత విజయాలను మోడీ తెలియజేశారు.

మానవత్వం నేర్పిన మహనీయుడు గాంధీ

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

టీ మీడియా, అక్టోబర్ 2,హైదరాబాద్: అహింసనే ఆయుధంగా మలచిన సమరయోధుడు, మానవాళికి మానవత్వం నేర్పిన మహనీయుడు మహాత్మా గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. స్వాతంత్ర్య పోరాట దిక్సూచి, భరతజాతి మౌలిక స్ఫూర్తి అంతర్జాతీయ సత్యాగ్రహ దినోత్సవంగానూ పాటించే జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆ ఆదర్శమూర్తికి రేవంత్ రెడ్డి ఘననివాళులు అర్పించారు.

వీధిని ఊడ్చిన సీఎం చంద్రబాబు

టి మీడియా, అక్టోబర్ 2,మచిలీపట్నం :లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చీపురు పట్టి శుభ్రం చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతి సందర్భంగా 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. మచిలీపట్నంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చీపురు పట్టి శుభ్రం చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతి సందర్భంగా 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు.

ఫార్మసీ విద్యార్థినిపై లైంగిక దాడి

-ముగ్గురు యువకుల పైశాచికత్వం
-లవంతంగా మద్యం తాగించి ఘాతుకం
-ఆలస్యంగా వెలుగులోకి ఘటన

టీ మీడియా, అక్టోబర్ 2,వరంగల్ : వరంగల్ లోని ఓ ప్రైవేటు కళాశాలలో బీఫార్మశీ రెండో సంవత్సం చదువుతున్నవిద్యార్థిని పై ముగ్గురు యువకులు లైంగిక దాడికి పాల్పడ్డారు. బలంతంగా మద్యం తాగించి లైంగిక దాడి చేసినట్లు ఆమె ఆరోపించారు. గత నెల 15న సంఘటన జరగ్గా , ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

కారు ఎక్కించుకు వెళ్లి

భూపాలపల్లి జిల్లాకు చెందిన పార్మశీ విద్యార్థిని హాస్టల్‌లో ఉంటూ చదువుతోంది. ఈ నెల 15న ఓ యువకుడి బలవంతంగా కారులోకి ఎక్కించాడు. అప్పటికే అందులో ఇద్దరు యువకులు ఉన్నారు. వరంగల్ కూరగాయల మార్కెట్ సమీపలోన ఒక లాడ్జి మొదటి అంతస్తులోకి తీసుకు వెళ్లి బలవంతంగా మద్యం తాగించారు. అనంతరం ముగ్గురు లైంగిక దాడికి పాల్పడ్డారు. బాధితురాలు భయంతో ఈ విషయం ఎవరికీ చెప్పలేదు.

కుటుంబ సభ్యలకు చెప్పిన బాధితురాలు

ఇటీవల పరీక్షలు ముగియడంతో ఇంటికెళ్లిన బాధితురాలు కుటుంబ సభ్యులకు ఈ విషయం ఆ విద్యార్థిని చెప్పింది. రెండు రోజుల కిందట తల్లి, యువతి ఇద్దరూ కలిసి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను కలిసి జరిగిన సంఘటన వివరించారు. మొదట హనుమకొండ పోలీసులకు రిఫర్ చేసినట్లు తెలిసింది. ఆ ప్రాంతం ఇంతేజార్ గంజ్ పోలీసు స్టేషన్ పరిధిలో సంఘటన జరిగినట్లు తెలుసుకుని యువతిని అక్కడికి పంపించారు. ఇంతేజార్‌గంజ్ ఠాణాలో బాధితురాలు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన ఇంతెజార్ గంజ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధితురాలు చెప్పిన వివరాలను అనుసరించి ఆమెను నిర్బంధించిన కూరగాయల మార్కెట్ సమీపంలోని లాడ్జిలో సీసీ ఫుటేజీలను పరిశీలించారు. అక్కడ ప్రధాన నిందితుడు ఇచ్చిన ఆధార్ కార్డ్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు.

మరో నిందితుని కోసం గాలింపు

ఆధార్ సాయంతో బాధితురాలి మిత్రుడితో పాటు మరొకరిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో ఒకరిది భూపాలపల్లిగా గుర్తించారు. పరారీలో ఉన్న మరో యువకుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. అతడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. మూడో నిందితుడిని కూడా త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఇంతెజార్ గంజ్ పీఎస్ సీఐ శివకుమార్ తెలిపారు. బాధిత యువతిని భరోసా కేంద్రానికి తరలించి, కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వివరించారు. ఇదే హోటల్ లో గతంలో కూడా ఇలాంటి ఘటన జరిగినట్లు తెలిసింది.

పెను విపత్తులో... పశ్చిమాసియా

అమెరికా అండతో చెలరేగుతున్న ఇజ్రాయిల్

టి మీడియా, అక్టోబర్ 2,ఢిల్లీ :అమెరికా అండ చూసుకుని ఇష్టానుసారంగా చెలరేగుతున్న యూదు దురహంకార ఇజ్రాయిల్ నేడు పశ్చిమాసియాకు పెను విపత్తుగా మారింది. గాజా, వెస్ట్‌బ్యాంక్‌లపై క్రూరమైన దాడులు చేస్తూ అమాయక పౌరులను పెద్దయెత్తున ఊచకోత కోస్తున్న యుద్ధోన్మాది నెతన్యాహు ఇప్పుడు లెబనాన్‌పై తెగబడ్డాడు.

మిగతా 3లో..

హైడ్రా ఆర్డినెన్స్ కు గవర్నర్ ఆమోద ముద్ర

-విస్తృత అధికారాలు కట్టబెట్టిన ప్రభుత్వం

ఓటి మీడియా, అక్టోబర్ 2,హైదరాబాద్ :విపత్తు స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ- హైడ్రాకి విస్తృతాధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. రాజముద్ర పడటంతో ఇకపై హైడ్రా చేపట్టే అన్ని కార్యకలాపాలకు చట్టబద్ధత లభించింది. ఆ చట్టాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నారు. అప్పటివరకు హైడ్రాకి ఈ ఆర్డినెన్స్ రక్షణగా ఉండనుంది.ఇది ఇలా ఉంటే ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఆర్డినెన్స్‌పై గవర్నర్ పలు సందేహాలు వ్యక్తం చేయగా పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ నివృత్తి చేయడంతో జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు, ఆటస్థలాలు సహా ప్రభుత్వ ఆస్తులను సంరక్షించడం సహా ప్రకృతి వైపరీత్యాల సమయంలో రక్షణ చర్యలు, భారీ వర్షాలు వచ్చినపుడు ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకొని క్రమబద్ధీకరించడం, అగ్నిమాపకశాఖ సేవలకు ఎన్?ఓసీ జారీ తదితర లక్ష్యాలతో జులై 19న జీవో ఎమ్?ఎస్ 99 ద్వారా రాష్ట్రప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది.రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా పరిధిలో ఓఆర్?ఆర్? వరకు ఉన్న ప్రాంతాన్ని హైడ్రా పరిధిలో చేర్చారు. హైడ్రా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్తుల పరిరరక్షణ విభాగం, విపత్తు నిర్వహణ విభాగాలు ఇప్పటికే పనిచేస్తుండగా, ఆర్డినెన్స్‌తో మరిన్ని కీలక అధికారాలు హైడ్రాకు దాఖలుపడ్డాయి. ఆ విభాగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఇటీవలే పలువురు ఉన్నతాధికారులు, సిబ్బందిని ప్రభుత్వం కేటాయించింది.

ఆక్రమణలను పరిశీలించడం, నోటీసులివ్వడం, ప్రభుత్వ స్థలాల్లోని ఆక్రమణల తొలగింపు అధికారం కల్పించే జీహెచ్ఎంసీ చట్టం-1955లోని సెక్షన్ 374బీ ని ఆర్డినెన్స్‌లో చేర్చారు. అనధికారిక

మిగతా 3లో..

మృత్యు రహదారి

-ఏడాదిన్నరలో 13 మంది మృత్యువాత

టీ మీడియా, అక్టోబర్ 2,ఆదిలాబాద్ : పచ్చని గుట్టల నడుమ వంపులు తిరిగే మేకల గండి మూలమలుపు ప్రమాదాలకు నిలయంగా మారింది. మేకలగండి జాతీయ రహదారిలో ప్రయాణమంటేనే అరచేతిలో ప్రాణాలు పెట్టుకుంటున్నారు. జాతీయ రహదారి నిర్మాణ సంస్థ ముందుచూపు కొరవడి మూలమలుపు వద్ద రోడ్డు నిర్మాణం చేపట్టింది. గుడియత్నూర్ దాబా ఏరియా నుండి సీతా గొంది వరకు ఏటవాలుగా రహదారి స్లూపుగా ఉండడం వల్లే ఏమాత్రం వేగంగా వచ్చిన వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇక్కడ ప్రమాదాన్ని హెచ్చరిస్తూ ఎలాంటి బోర్డులను అధికారులు ఏర్పాటు చేయలేదు.

ఏడాదిన్నరలో 18 మంది మృతి

ఇక్కడ ఏడాదిన్నర నుంచి చూస్తే ఇప్పటి వరకు ప్రమాదాల్లో చిక్కుకుని 18 మంది మృతి చెందారు. గతంలో 13 మంది మృతి చెందగా, సోమవారం అర్ధరాత్రి తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృత్యువాత పడ్డారు. వరస ప్రమాదాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు.

మేకల గండిని ఆక్సిడెంటల్ ప్రోన్ ఏరియా

ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం మేకల గండి మూలమలుపు మేకల గండిని ఆక్సిడెంటల్ ప్రోన్ ఏరియా గా రోడ్డు రవాణా సంస్థ అధికారులు ప్రకటించారు. 95 డిగ్రీల కోణంలో అస్తవ్యస్తంగా రోడ్డు నిర్మాణం చేపట్టింది. ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యమే ప్రమాదాలకు హేతువుగా మారింది. జాతీయ భద్రత వారోత్సవాల్లో భాగంగా రోడ్డు రవాణా సంస్థ అధికారులు మేకల గండిని ఆక్సిడెంటల్ ప్రోన్ ఏరి యాగా ప్రకటించారు. ఈ మేరకు నేషనల్ హైవే అథారిటీ అధికారులు మూలమలుపు వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్, హెచ్చరికల బోర్డులు, రంబుల్ ట్రిప్స్, అతివేగ పరిమితిని సూచించే బోర్డులు, 100 మీటర్ల దూరంలో ముందుగా ఎల్లో బ్లింకింగ్ లైట్ లు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఒకటి రెండు చోట్ల రంబుల్ ట్రిప్స్ సూచికలు తప్ప మరి ఏవి ఇక్కడ ఏర్పాటు చేయలేదు.

ఏడాదిన్నరలో 13 మంది బలి..

మేకలగండి మూల మలుపు వద్ద ఏటవాలుగా పల్లపు ప్రాంతంలో రహదారి నిర్మాణం ప్రమాదాలకు కారణమవుతోంది. అదిలాబాదు వచ్చి వాహనాలన్నీ అతివేగంగా వస్తు అదుపుతప్పి పక్కనే లోయలో పడుతున్నాయి. గత ఏడాది ఇంద్రవెల్లి మండలం కెస్లాగూడ కు చెందిన నలుగురు ఆదివాసి కుటుంబ సభ్యులు ఆటోలో వస్తూ అదుపుతప్పి బోల్తా కొట్టింది. డ్రైవర్ తో సహా నలుగురు మృతి చెందారు. అంతేగాక ఆదిలాబాద్ పట్టణానికి చెందిన పంచాయతీరాజ్ ఇంజనీర్ కుటుంబ సభ్యులతో హైదరాబాద్ నుండి వస్తూ రాత్రి వేళలో ఎర్టిగా వాహనం బోల్తా కొట్టి నలుగురు మృతి చెందారు. తాజాగా ఆదిలాబాద్ కు చెందిన సయ్యద్ మొయిజుద్దీన్ (67) తన కుటుంబ సభ్యులతో ఖైంసాకు వెళ్లి వస్తుండగా ఇదే చోట వాహనం పల్టీలు కొట్టి ఐదుగురు కుటుంబ సభ్యుల ప్రాణాలు రెప్ప పాటులో గాలిలో కలిసిపోయాయి.

కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

మేకల గండి మూలమలుపు రహదారి ప్రమాదాలకు నెలవుగా మారినా.. సంబంధిత అధికారులకు చీమ కుట్టినట్టైనా లేదు. ప్రమాద సూచిక బోర్డులు, ఇతరత్రా రహదారి నిబంధనలు పాటించకపోవడం నేపథ్యంలో మరిన్ని ప్రమా దాలు జరిగేందుకు ఆస్కారం ఉంది. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి మేకల గండి యాక్సిడెంట్ ప్రోన్ ఏరియా పై దృష్టి సారించి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

గాంధీ కలలు కన్న స్వచ్ఛ భారత్ ను సాధించేందుకు కృషి చేయాలి

ఎజిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

టీ మీడియా, అక్టోబర్ 2, వనపర్తి బ్యూరో : ఆయుధాలతో సాధించలేనిది అహింసతో సాధించిన గాంధీ మార్గం అన్నివేళలా ఆచరణీయం. గాంధీ కలలు కన్న స్వచ్ఛ భారత్ ను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. భారతదేశ స్వతంత్ర పోరాట సమయంలో ఆధునిక మారణాయుధాలు కలిగిన బ్రిటిష్ వారితో ఎదురు వెళ్లి అదే ఆయుధాలతో పోరాటం చేయడం వల్ల ఫలితం ఉండదని గ్రహించిన గాంధీ అహింసా వాదంతో తిరుగులేని ఆయుధాన్ని బ్రిటిష్ వారిపై ప్రయోగించి, వారు ఏర్పాటు చేసిన సమావేశాలలో పాల్గొంటూ చాలా చాకచక్యంగా స్వాతంత్రాన్ని సంపాదించారని ఆ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ పొందాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపు నిచ్చారు.

వనపర్తి జిల్లా కార్యాలయాల సమీకృత భవన ప్రాంగణంలో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో సమాజం ఆర్థికంగా, వ్యవసాయకంగా, విద్య, వైద్య రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆశించిన గాంధీజి కన్న కలలు సహకారం అవుతున్నాయని ఆయన అన్నారు .

ప్రశ్నించడానికి భయపడే ఆనాటి సమాజంలో అందరినీ ఒక తాటిపైకి తీసుకొచ్చి శాంతియుతంగా అహింసా మార్గంలో నడిపించి బ్రిటీష్ వారిలో వణుకు పుట్టించిన గాంధీ ఆలోచన విధానం నేటికీ విశేషంగానే చెప్పబడుతుందని ఆయన అన్నారు.

అనంతరం డాక్టర్ కే.వి.ఆర్ వీరయ్య మహాత్మ గాంధీ పై రచించిన ఆత్మకథ లేక సత్యశోధన పుస్తకాన్ని ఆవిష్కరించారు. పుస్తక రచయిత కమటం వీరయ్యను శాలువా తో సత్కరించారు.

అదనపు కలక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా అధికారులు, తదితరులు ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ సిబ్బంది బాపూజికి నివాళులర్పించారు.

మహనీయుడు బాపూజీ

-నీలం మధు ముదిరాజ్

టీ మీడియా ,అక్టోబర్ 2,పటాన్చెరు: మండలం చిట్కుల్ గ్రామంలోని మహాత్ముడి విగ్రహానికి పూలమాల వేసి నీలం మధు ముదిరాజ్ ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతావనికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించడం కోసం అహింసా పద్ధతిలో శాంతియుతంగా పోరాటం చేసి అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అన్నారు. గాంధీజీ ఎంచుకున్న శాంతి అహింస మార్గం భారతీయులకే కాదు ప్రపంచానికే స్ఫూర్తినిచ్చిందని కొనియాడారు. అలాంటి మహోన్నత బాపూజీ మార్గం నుంచి నేటి యువత స్ఫూర్తి పొంది ఆయన బాటలో పయనించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఈవో కవిత మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్, మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి,వి నారాయణరెడ్డి,కృష్ణ,చాకలి వెంకటేశ్,తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా ఎస్ఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

టీ మీడియా, అక్టోంబర్ 2, వనపర్తి బ్యూరో : శ్రీ రంగాపూర్ మండల పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ యం. రామకృష్ణని బుధవారం నాగరాల కాంగ్రెస్ నాయకులు ఆర్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ నరేందర్ రెడ్డి , ఆంజనేయులు, ఆనంద్, దొడ్డి కిష్టయ్య, తిరుపతి, శ్రీను, కురుమూర్తి, కేశపాగ చందు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

టీ మీడియా, అక్టోబర్ 2, వనపర్తి బ్యూరో : పెద్దమందడి మండలం అల్వాలా గ్రామంలో చేపల వేటకు వెళ్లి మరణించిన నరసింహ కుటుంబాన్నికి 3000/-వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన జిల్లెల ఆదిత్యరెడ్డి . అదేవిధంగా స్థానిక గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ పెద్దగౌని లక్ష్మి కాంత్ రెడ్డి 2000/-వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేశాడు. లక్ష్మి కాంత్ రెడ్డి, రాజావర్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి,టంకరి రాములు,కొండన్న, చంద్రయగౌడ్,నాగేశ్వర్ రెడ్డి, ఆటో వెంకటన్న, ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు కలిసి మరణించిన నరసింహ కు నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

చిన్నారి నాగపురి లాస్యను ఆదుకున్న చిన్నాన్న

టీ మీడియా, అక్టోబర్ 2,వనపర్తి బ్యూరో : గోపాల్ పేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన నాగపురి లాస్య తండ్రి నాగపురి శేఖర్ ఈ పాపకు 8 సంవత్సరాలు ఉన్నాయి. అయినా ఎత్తు పెరగడం లేదు. ఇట్టి విషయాన్ని గోపాల్ పేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాడిపర్తి మాజీ సర్పంచ్ గుండ్రాతి గణేష్ గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి నాగపురి లాస్యకు మెరుగైన వైద్యం కోసం గ్రోత్ హార్మోన్ ఇంజక్షన్ కోసం 75000 వేల రూపాయలు నిన్న జరిగిన మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజాభవన్లో ఎల్ఓసి ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీరంగపుర్ జడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్ , జనార్దన్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ పేట కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కావలి చంద్రశేఖర్ పాల్గొనడం జరిగింది.

మహాత్మాగాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

టీ మీడియా,అక్టోబర్ 2,గోదావరిఖని : గోదావరిఖని పట్టణంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో ఎన్సీపీ పార్టీ యువజన నాయకులు మొలుగూరి మహేష్ ఆధ్వర్యంలో బుధవారం భారత జాతిపిత మహాత్మా గాంధీ, భారతదేశ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ మేకల శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి,లాల్ బహదూర్ శాస్త్రి ల చిత్రపటానికి పూల మాలలు వేసి,భారత స్వాతంత్ర్య ఉద్యమంలో వారు చేసిన సేవలను స్మరించు కున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర,జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు,యువజన నాయకులు మొలుగూరి మహేష్,విద్యార్థి నాయకులు నాగుల శివకుమార్,కుమ్మరి నాగార్జున,పొడిషెట్టి మణిదీప్,సదానందం గౌడ్,భాస్కర్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



గాంధీ, లాల్ బహదూర్లకు మోడీ నివాళి

టి మీడియా, అక్టోబర్ 2,ఢిల్లీ: భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో అత్యంత ప్రసిద్ధ వ్యక్తి అయిన మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బుధవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ఎక్స్ లో పోస్ట్ చేశారు. 'గౌరవనీయులైన బాపు జీవితం మరియు సత్యం, సామరస్యం మరియు సమానత్వంపై ఆధారపడిన ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని' పోస్ట్లో మోదీ పేర్కొన్నారు. జాతిపితగా కీర్తించబడిన మహాత్మా గాంధీ సత్యం, అహింస సూత్రాలను దృఢంగా అనుసరించారని తెలిపారు. ఈ సూత్రాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని తరాల రాజకీయ నాయకులు, కార్యకర్తలను ప్రేరేపించాయని పేర్కొన్నారు. భారతదేశ రెండవ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయనకు కూడా ప్రధాని మోదీ నివాళులర్పించారు. "తన జీవితాన్ని దేశ సైనికులు, రైతులు మరియు కీర్తి కోసం అంకితం చేశారు" అని పిఎం మోడీ శాస్త్రి గురించి చెప్పారు. "జై జవాన్, జై కిసాన్" అని లాల్ బహదూర్ శాస్త్రి నినదించారని పేర్కొన్నారు. అతని సరళత, నిజాయితీ అతనికి విస్తృత గౌరవాన్ని సంపాదించిపెట్టాయని మోడీ పేర్కొన్నారు.

మహాత్మా గాంధీ జయంతి వేడుకలో పాల్గొన్న -జిల్లెల చిన్నారెడ్డి

టీ మీడియా, అక్టోబర్ 2, వనపర్తి బ్యూరో : వనపర్తి పట్టణ కేంద్రంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి .వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు జిల్లెల చిన్నారెడ్డి , రాజేంద్రప్రసాద్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. వనపర్తి పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త మన్నెం ఏర్పాటు చేసిన బ్లడ్ క్యాంపు కి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి , జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ మన భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోసించారు. అలాంటి మహనీయుని జయంతి కార్యక్రమం నిర్వహించుకోవడం అభినందనీయం అని తెలియచేశారు. సామాజిక కార్యకర్త మన్నెం సమాజం చైతన్యం పరచడానికి ఎన్నో సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో మందికి స్ఫూర్తి అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు కోట్ల రవి, ఫిషరీస్ చైర్మన్ నందిమల్ల యాదయ్య, మైనారిటీ నాయకులు ఖమ్మర్ మియా, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, మాజీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్,సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు,సీనియర్ నాయకులు చీర్ల జనార్దన్, రాగి వేణు, అక్తర్,బాబా,వెనచారీ,నారాయణ, పెంటన్న యాదవ్,జానంపేట నాగరాజు, అబ్దుల్లా,వెంకటేశ్వర్ రెడ్డి, దసరాజు భాస్కర్,సిరువటి సురేష్,లక్ష్మయ్య, రాంబాబు, గడ్డం వినోద్,పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాల సాధనకు మనందరం కృషి చేయాలి

-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

టీ మీడియా, అక్టోబర్ 2, వనపర్తి బ్యూరో : మహాత్మాగాంధీ జయంతి వేడుకలు వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గాంధీజీ సూచించిన శాంతి, అహింస, సత్యం మార్గంలో ముందుకు సాగాలని గాంధీ సన్మార్గంలో ప్రయాణిస్తూ నమ్మిన సిద్ధాంతాలను విలువలను నిబద్ధతతో ఆచరించడం వల్ల ఆయన కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం అయ్యాయని అన్నారు. స్వాతంత్రం కోసం గాంధీజి చేసిన సేవలు దేశ అభివృద్ధి కోసం నిస్వార్థంగా ఆయన ఆశయాల సాధనకు మనందరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి, డి సీ ఆర్ బి డీఎస్పీ కృష్ణ కిషోర్ , ఆర్ఐ లు శ్రీనివాస్ అప్పలనాయుడు, ఎస్డి ఎస్ఐ శివకుమార్, నరేష్,జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జాతిపితకు ఘన నివాళులు

టీ మీడియా, అక్టోబర్ 2, వనపర్తి బ్యూరో : జాతిపిత మహాత్మాగాంధీ 155వ జన్మదిన పురస్కరించుకొని టీఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగానే నివాళులు అర్పించారు .జిల్లా అధ్యక్షుడు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డి .కృష్ణయ్య మాట్లాడుతూ జాతీయ సమైక్యత కోసం శాంతి సామరస్యం, సమగ్రత కోసం కృషి చేసిన మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని కోరారు. మత సామరస్యం నెలకొల్పి, కులమతాల వ్యతిరేకంగా నిర్వహించిన పోరాటాలు ,ఆదర్శాలను జాతి ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నాయకులు ఆర్ రామన్ గౌడ్ ,బి వెంకటేష్, పి.శ్రీనివాస్ గౌడ్ ఎన్ , చంద్రయ్య , తిమ్మప్ప అయోధ్యరాములు, శ్రీరామ్ ,మల్లేష్, వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

టీ మీడియా, అక్టోబర్ 2, మహానంది: మహానంది మండలంలోని అన్ని గ్రామాల్లో 155వ గాంధీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మహానంది సమీపంలోని జీవన శంకర తపోవనం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి మండల జనసేన పార్టీ అధ్యక్షులు మారెడ్డి రామయ్య, నల్లబోతుల మల్లికార్జున, మిద్దె శివ పూలమాలవేసి నివాళులర్పించారు. గాంధీ జయంతి సందర్భంగా తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఈఓఆర్డి శివ నాగజ్యోతి, గాజులపల్లి గ్రామంలోని సర్పంచ్ చంటి, టిడిపి నాయకులు గంగవరపు మహేశ్వర్ రెడ్డి, రవి స్వామి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్,పంచాయతీ కార్యదర్శి మమ్మద్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం గ్రామసభలు నిర్వహించి, గ్రామ పంచాయతీకి సంబంధించిన విధులు, గ్రామపంచాయతీ గ్రామాభివృద్ధికి అవసరమైన విధానాలను రూపొందించడంలో కీలకపాత్ర గురించి, రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల గుర్తింపు, వచ్చే కాలానికి చేపట్టే పనులు, బడ్జెట్లో ఆమోదించాల్సిన అంశాలను గురించి చర్చించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. అహింసా మార్గం ద్వారా పోరాడి స్వాతంత్ర్య సాధించిన మహాత్మాగాంధీ అందరికీ ఆదర్శమని,నేటి యువత గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దసరా నవరాత్రుల ఉత్సవాలు

టీ మీడియా, అక్టోబర్ 02, మహానంది: మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దసరా నవరాత్రుల ఉత్సవాలు ఈ నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీవారి సేవా సమిత,ఆలయ కమిటీ వారు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ...ప్రతిరోజు అమ్మవారి ఆవాహనం చేసుకొని, నిత్య కైంకర్యాలు ప్రదోషకాల సమయం సాయంత్రం సహస్రనామ, కుంకుమార్చన, పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృప కటాక్షాలకు పాత్రులు కాగలరని కోరారు.

3 రోజులు ఉరుములతో వర్షాలు

టీ మీడియా, అక్టోబర్ 2,హైదరాబాద్: తెలంగాణకు వచ్చే మూడు రోజులు మోస్తరు నుంచి భారీ వర్ష సూచన ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. కొన్ని ప్రాంతాలలో మోస్తరు వర్షాలు.. మరికొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశముందంది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, గద్వాల, వనపర్తి జిల్లాలలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్నగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మంతో పాటు కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని చెప్పింది వాతావరణ శాఖ. అటు రాష్ట్రంలోని 14 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఉరుములు, మెరుపులతో గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది.

మహాత్మా గాంధీ జయంతి

టీ మీడియా, అక్టోబర్ 2,జన్నారం : మండలం వావిలాల. గ్రామంలో మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్ ఈవో అనుపమ కరుణాకర్ గౌడ్ యాదగిరి వీరేష్ ముదిరాజ్ మోహన్ శ్రీకాంత్ మల్లేష్. యువజన సంఘాల నాయకులు ప్రజలు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇరాన్‌కు భారతీయులు ప్రయాణం చేయవద్దు

-విదేశాంగ శాఖ సూచన

టి మీడియా, సెప్టెంబర్ 2,న్యూఢిల్లీ : ఇజ్రాయెల్‌పై ఇరాన్ భారీ స్థాయిలో క్షిపణులతో దాడులు చేస్తోంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం సూచనలను జారీ చేసింది. ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు వద్దని భారతీయులకు సూచించింది. ఆ దేశంలో ఉన్న భారతీయ పౌరులు అప్రమత్తంగా ఉండాలని కోరింది. సహాయ సహకారాల కోసం టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని కోరింది. మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో నెలకొన్న పరిస్థితులను, తీవ్రతను భారత ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. భారతీయ పౌరులు ఇరాన్‌కు అనవసరమైన ప్రయాణాలను నివారించాలని సూచించారు. ప్రస్తుతం ఇరాన్‌లో నివసిస్తున్న వారు అప్రమత్తంగా ఉండాలని, టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు.

ప్రిన్సిపాల్ లక్ష్మణరావుకు స్వచ్ఛత హీ సేవ పురస్కారం

టీ మీడియా, అక్టోబర్ 02, మహానంది: నంద్యాలలో గాంధీ జయంతి సందర్భంగా పురపాలక సంఘం, జిల్లా పంచాయతీ, కలెక్టర్ వింగ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో తిమ్మాపురం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ను రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాలు స్వచ్ఛత హీ సేవ పురస్కారంతో బుధవారం సన్మానించారు. ఈ పురస్కారం తమ పాఠశాలలో మరిన్ని అవగాహన కార్యక్రమాలు జరుపుటకు ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు. స్వచ్ఛత హీ సేవ పురస్కారానికి ఎంపికైన లక్ష్మణరావును పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

టీ మీడియా, అక్టోబర్ 2, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన వనపర్తి జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్రం కోసం తన ప్రాణాన్ని అర్పించారు. మన దేశాన్ని స్వతంత్రం వైపు నడిపించి స్ఫూర్తిదాయకంగా నిలిచి స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహాత్ముడి సేవలను దేశమంతా స్మరించుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్ , మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ తిరుపతయ్య , సీనియర్ కాంగ్రెస్ నాయకులు సతీష్ యాదవ్, కౌన్సిలర్ బ్రహ్మచారి , రామ్ రెడ్డి , దేవన్న , కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

మహానందిలో ఉద్యోగులకు విధుల కేటాయింపు

టీ మీడియా, అక్టోబర్ 02, మహానంది: మహానంది దేవస్థానంలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులు 18 మందికి విధులను కేటాయిస్తూ బుధవారం ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగానే ఏఈవో వై. మధుకు ఆలయం, కార్యాలయం మొత్తం విభాగం కేటాయించారు.శ్రీశైలం దేవస్థానం నుంచి బదిలీపై వచ్చిన దేవికకు సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్ పి. సుబ్బారెడ్డికి శానిటేషన్, కోర్టు పనులు, ఆడిట్,జనరల్ విభాగాలు అప్పగించారు. సీనియర్ అసిస్టెంట్ జగదీశ్వరరెడ్డికి డీసీబీ సెక్షన్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులుకు సెకండ్ షిఫ్ట్, ప్రోటోకాల్ ఇన్స్పెక్టర్తోపాటు ఏ-6 సీటును కేటాయించారు. జూనియర్ అసిస్టెంట్ అనురాధకు డోనేషన్ కౌంటర్, వెంకటలక్ష్మికి ఆలయంలోపల మహిళా విభాగం శానిటేషన్, జూనియర్ అసిస్టెంట్ నాగమల్లయ్యకు బీ-2 సెక్షన్ ని పడితరం, డీసీబీ గుమస్తాకు సహాయకులుగా కేటాయించారు. రికార్డు అసిస్టెంట్ సీహెచ్ లక్ష్మయ్య శివాలయం, మరో రికార్డు అసిస్టెంట్ ఏ. రామశివకు అకామడేషన్ 2వ షిఫ్ట్, ఎన్ఎంఆర్ బిందుదేవికి ప్రసాదాల టికెట్ల కౌంటర్లు కేటాయించారు. వీరితోపాటు మరికొందరికి విధులు మార్పు చేయడం జరిగింది.

రోగులకు, బ్రెడ్లు పాలు పంపిణీ

టీ మీడియా ,అక్టోబర్ 2 ,పెద్ద దోర్నాల :పెద్దదోర్నాల ప్రభుత్వ వైద్యశాలలో ముస్లిం మైనారిటీ పరిరక్షణ హక్కుల సమితి అధ్యక్షులు .పూల బాబు ఆధ్వర్యంలో గాంధీ జయంతి పురస్కరించుకుని రోగులకు, బ్రెడ్లు పాలు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మైనారిటీ పరిరక్షణ హక్కుల సమితి అధ్యక్షులు పూల బాబు మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా పేదలైన వారికి బ్రెడ్లు పాలు. పంపిణీ చేయడం తనకు చాలా ఆనందంగా ఉందని తమ హక్కుల సమితి ద్వారా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు పూల బాబు,అబ్దుల్ కరీం, మహబూబ్ బాషా, నూర్ భాషా, యూనిస్ భాష, లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి మానవాళికి స్ఫూర్తి

-మహాత్మ గాంధీ,లాల్ బహుదూర్ శాస్త్రి

టీ మీడియా, అక్టోబర్ 2, వనపర్తి బ్యూరో : వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని భారతదేశ మాజీ లాల్ బహుదూర్ శాస్త్రి జయంతిని మహానీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.రాజారాం ప్రకాష్ మాట్లాడరు. ఈ కార్యక్రమంలో మండ్ల దేవన్న నాయుడుగంధం నాగరాజు ,వేణుగోపాలచారి,కర్ణాకర శెట్టి, నాగబందియాదగిరి శెట్టి, గోనూరు వెంకటస్వామి, దొంత అశోక్, రవికుమార్, సురేష్ ,బాలేశ్వరయ్య, శ్రీనివాసులు,రెడ్డి సేవా సంఘం నాయకుడు రఘునాథ రెడ్డి , యుటిఎఫ్ నాయకులు వెంకటేష్ , బక్కన్నడి టి యు నాయకుడు వెంకటస్వామి కురుమూర్తి మొదలగు వారు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు మహానందీశ్వరుడు

టీ మీడియా, అక్టోబర్ 2, మహానంది:దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా బుదవారం శ్రీ మహానందీశ్వర స్వామి, శ్రీ కామేశ్వరి అమ్మవారు నంద్యాలకు బయలుదేరారు.నంద్యాలలోని బ్రహ్మానందీశ్వర స్వామి వారి దేవాలయంలో 3వ తేదీ నుండి నిర్వహించే దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలకు ఆనవాయితీ ప్రకారం మహానంది క్షేత్రం నుంచి ఉత్సవ విగ్రహాలు నంద్యాలకు ఆలయ అధికారులు సాగనంపారు. ముందుగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ దసరా తొమ్మిది రోజులు బ్రహ్మానందీశ్వర ఆలయంలో విశేష పూజలను అందుకుని విజయదశమి రోజు, నంద్యాలలో గ్రామోత్సవం తర్వాత తిరిగి స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులు మహానంది క్షేత్రానికి చేరుకుంటారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నల్ల కాలువ శ్రీనివాసరెడ్డి, ఏఈఓ.మధు, ఆలయ వేద పండితులు రవిశంకర అవధాని, దాత లక్క బోయిన మార్కెట్ ప్రసాద్, ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

టీ మీడియా, అక్టోబర్ 2, పటాన్చెరు: నియోజకవర్గం.జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను బుధవారం సాయంత్రం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న బస్తీలో జరిగిన వేడుకల్లో కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ అద్దం పడుతుందన్నారు. పూలను పూజించే సాంప్రదాయం ఒక తెలంగాణలోనే ఉందని ఇది ఎంతో గర్వకారణం అన్నారు. మహిళలు బతుకమ్మ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంపత్ రెడ్డి నారాయణ రెడ్డి .శ్రీధర్ రెడ్డి రవీందర్ రెడ్డి మోహన్ రెడ్డి స్వప్న అనిత స్వరూప సునీత రాణి ప్రత్యుష , అనుష కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ గాంధి జయంతి

టీ మీడియా అక్టోబర్ 2:ఎండపల్లి:రాజారాంపల్లి గ్రామంలోతెలంగాణఆర్యవైశ్యపేద కుటుంబాలసంక్షేమ సంఘం వ్యవస్థాపకులు సముద్రాల రమేష్ గుప్తా ఆధ్వర్యంలో, బాపూజీ చిత్రపటానికి పూల మాల వేసి పండ్లు స్వీట్ లు పంచిపెట్టి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రమేష్ గుప్తా మాట్లాడుతూ. బాపూజీ చూపిన శాంతి మార్గం లోనే పయనించాలని అహింస మార్గమే ప్రపంచ శాంతికి దొహధపడుతుందాన్నారు. కార్య క్రమంలో రాయచందు సదాశివ,కట్టభాస్కర్,సతీష్, లక్ష్మణ్,గంప సతీష్,రవి కంటి గట్టయ్య,కాశంచంద్రశేఖర్,క్రాంతికుమార్, శేఖర్,శివ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా వాహన తనిఖీలు

టీ మీడియా,అక్టోబర్ 2, పెద్దదోర్నాల: పెద్ద దోర్నాల నటరాజు సెంటర్ లో జిల్లా ఎస్పీ కిషోర్ ఆదేశాలతో మంగళవారం దోర్నాల ఎస్సై. మహేష్ ఆధ్వర్యంలో సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకూ అన్ని ప్రాంతాల్లోనూ ఏకకాలంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు.జిల్లా ఎస్పీ కిషోర్ ఆదేశాలతో హెూంగార్డు వరకూ అందరూ సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకూ అన్ని ప్రాంతాల్లోనూ ఏకకాలంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.మత్తుపదార్థాలు, అతి వేగంగా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులను, శబ్ద కాలుష్యాన్ని సృష్టించే ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను కలిగి ఉండాలని. హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూ రెన్సు, వాహనాలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ద్విచక్ర వాహనాల పై త్రిబుల్ డ్రైవింగ్ చేయవద్దని మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వవద్దని పరిమితికి మించిన వేగంతో వెళ్ళవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

టీ మీడియా, అక్టోబర్ 2,పెద్ద దోర్నాల :పెద్ద దోర్నాల నటరాజ్ సెంటర్లో.మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా దోర్నాలలోని స్థానిక మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి.హారిక .మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి. గుమ్మ ఎల్లేష్. రమణయ్య. ప్రజాప్రతినిధులు,వైస్సార్సీపీ నాయకులు. పాల్గొన్నారు

నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మండల తహసీల్దార్ మహమ్మద్ అరిపూద్దిన్‌కు సన్మానం

టీ మీడియా ,అక్టోబర్ 2,ధర్మారం: మండల కేంద్రంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మండల తహసీల్దార్ మహమ్మద్ అరిపూద్దిన్ ని,అలయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం అధ్యక్షులు అలై మామిడి శెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి షాల్వా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా -258 రీజనల్ చైర్మన్ అలై తాళ్లపల్లి సురేందర్ గౌడ్, క్లబ్ అధ్యక్షులు అలై మామిడి శెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అలై ఎలిగేటి మహేందర్, కోశాధికారి అలై తోడేటి మురళి గౌడ్, ఉపాధ్యక్షులు బొల్లం మల్లేశం,కందుల సతీష్, బైరి చంద్రమౌళి,ఎండి బాబా తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హీ సేవా పురస్కారం అందుకున్న ఈఓఆర్డీ

టీ మీడియ, అక్టోబర్ 2, మహానంది:మహానంది మండల ఈఓఆర్డీ శివ నాగజ్యోతి గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛత హీ సేవా పురస్కారం బుధవారం అందుకున్నారు. మండలంలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా, నంద్యాల కలెక్టర్ రాజకుమారి గణియా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. స్వచ్ఛత హీ సేవ పురస్కారం అందుకున్న ఈఓఆర్డీ శివ నాగజ్యోతిని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, అధికారులు, పలువురు అభినందించారు.

మహాత్మ గాంధీ జయంతి

టీ మీడియా, అక్టోబర్ 2,ఎండపల్లి: మండల కేంద్రంలోవివేకానంద యూత్ ఆధ్వర్యంలో జాతిపిత గాంధీజీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంది చిత్ర పటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు యూత్ సంయుక్త కార్యదర్శి రేణికుంట సుధీర్,ప్రచార కార్యదర్శి రాజేందర్ కార్యవర్గ సభ్యులు కిరణ్ జవాన్ శ్రీనివాస్,చందు,రవి, స్వామి,తిరుపతి,, కుమార్,ప్రవీణ్,వర్ధవేల్లి,సతీష్,తోడేటి మల్లేష్ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

సమాజానికి మానవాళికి స్ఫూర్తి

-మహాత్మ గాంధీ,లాల్ బహుదూర్ శాస్త్రి

టీ మీడియా, అక్టోబర్ 2,ఖమ్మం : జాతిపిత మహాత్మా గాంధీ గారి మరియు లాల్ బహుదూర్ శాస్త్రి గారి జయంతులను పురస్కరించుకొని కాంగ్రెస్ ఆఫీసు నందు మరియు గాంధీ చౌక్ నందు పూలమాల వేశారు ఐ ఎన్ టి సి ఆధ్వర్యంలో కొత్త సీతారాములు పాల్గొన్నారు. కొత్త సీతారాములు మాట్లాడుతూ.. 'గౌరవనీయులైన బాపు జీవితం మరియు సత్యం, సామరస్యం మరియు సమానత్వంపై ఆధారపడిన ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని' జాతిపితగా కీర్తించబడిన మహాత్మా గాంధీ సత్యం, అహింస సూత్రాలను దృఢంగా అనుసరించారని తెలిపారు. ఈ సూత్రాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని తరాల రాజకీయ నాయకులు, కార్యకర్తలను ప్రేరేపించాయని పేర్కొన్నారు.భారతదేశ రెండవ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయనకు కూడా నివాళులర్పించారు. "తన జీవితాన్ని దేశ సైనికులు, రైతులు మరియు కీర్తి కోసం అంకితం చేశారు" అని కొత్త సీతారాములు శాస్త్రి గారి గురించి చెప్పారు. "జై జవాన్, జై కిసాన్" అని లాల్ బహదూర్ శాస్త్రి నినదించారని పేర్కొన్నారు. అతని సరళత, నిజాయితీ అతనికి విస్తృత గౌరవాన్ని సంపాదించిపెట్టాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఎండి పాషా గజ్జి సూర్యనారాయణ శ్రీరాములు, రమణ కుమార్, వీసరి అంజయ్య, రాంప్రసాద్ పాల్వంచ కృష్ణ ఫజల్ ఉపేందర్ మైస అంజనేయులు కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు

న్యూజిలాండ్ లో ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు

ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

టీ మీడీయా, అక్టోబర్ వనపర్తి బ్యూరో : తెలంగాణ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు.ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి . విదేశీ పర్యటనలో ఉన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి న్యూజిలాండ్ తెలంగాణ సెంట్రల్ అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు బతుకమ్మ ప్రారంభ ఉత్సవాలలో పాల్గొని అక్కడి తెలుగువారైన సోదర సోదరీమణులకు కలసి దసరా నవరాత్రుల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. న్యూజిలాండ్ మినిస్టర్ కరెన్ చౌర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగకు విశేష ప్రాచుర్యం కలిపించిన ఘనత కె.సి.ఆర్ ది అని అన్నారు.ఒకప్పుడు తెలంగాణకు మాత్రమే పరిమితమైన దశలో తెలంగాణ ఉద్యమానికి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను జోడించటంతో బతుకమ్మ పండుగ విశ్వవ్యాప్తమైందని అందుకు కృషి చేసిన తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కవిత అభినందనీయులు అని కొనియాడారు. ప్రపంచ దేశాలలో ఉన్న తెలుగువారందరూ ఆయా దేశాలలో బతుకమ్మ ఉత్సవాలు జరిపి తెలంగాణ పూల సుగంధాలు వ్యాపింపచేస్తున్నారు అని అన్నారు.ఈ విజయ దశమి అందరి జీవితాలలో సుఖసంతోషాలు నింపాలని వారు చేసే పనులు విజయవంతంగా జరగాలని అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో పరంజ్యోతిజీ ఎం.పి,సంజీవ్ కుమార్,కళ్యాణ్ రావు,రామ్మోహన్,రామారావు,అరుణ్ ప్రకాష్,పోకల.కిరణ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

హైడ్రా ఆర్డినెన్స్ కు గవర్నర్ ఆమోద ముద్ర

ప్రకటనలకు జరిమానాలు విధించే అధికారం హైడ్రాకు బదిలీ అయింది. పురపాలక చట్టం-2019 ప్రకారం సంబంధిత కార్పొరేషన్, మున్సిపాలిటీ కమిషనర్‌కి ఉన్న అధికారాలు, బీపాస్ చట్టం-2020 ప్రకారం జోనల్ కమిషనర్ నేతృత్వంలోని జోనల్ టాస్క్‌ఫోర్స్ కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా టాస్క్‌ఫోర్స్‌కు ఉన్న అధికారాలను హైడ్రాకు ఇచ్చారు.హెచ్ఎండీఏ చట్టం-2008లోని పలు సెక్షన్ల కింద కమిషనర్‌కు ఉన్న అధికారం, భూ ఆదాయ చట్టంలోని సెక్షన్ 1317ఎఫ్ ప్రకారం ఆక్రమణల తొలగింపు, ఆస్తుల పరిరక్షణకి ఆర్డీవో, కలెక్టర్‌కు ఉన్న అధికారాలు, అవే అంశాలకు సంబంధించి నీటిపారుదల చట్టంలోని అధికారాలు, జీవో ఎం.ఎస్-67 ద్వారా 2002లో యూడీఏ/ఎగ్జిక్యూటివ్ అధికారికిచ్చిన అధికారాలని హైడ్రాకు కట్టబెట్టారు.భూ ఆక్రమణ చట్టం-1905లోని పలు సెక్షన్ల కింద జిల్లా కలెక్టర్, తహసీల్దార్, డీటీకి ఉన్న అధికారాలు, వాల్టా చట్టం-2002, తెలంగాణ బిల్డింగ్ రూల్స్, ఫైర్ సర్వీసెస్ చట్టంలోని పలు అధికారాలను హైడ్రాకి వర్తింపజేశారు. నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో జాప్యానికి తావు లేకుండా హైడ్రా కొత్త అధికారాలతో స్వయంగా చర్యలను సకాలంలో తీసుకోగలుగుతుంది.

పెను విపత్తులో... పశ్చిమాసియా

ఈ ప్రాంతంలో ఇరాన్‌కు మిత్రులుగా వున్న హిజ్బుల్లాలు, హౌతీలపైన ఏకపక్షంగా దాడులు చేయడం ద్వారా ఆ దేశాన్ని యుద్ధంలోకి లాగాలని, తద్వారా దీనిని ప్రాంతీయ యుద్ధంగా మార్చాలని అమెరికా, దాని తైనాతీల దుష్ట పన్నాగం. పాలస్తీనా భూభాగాలను చాలా వరకు కబళించిన ఇజ్రాయిల్ ఇప్పుడు పశ్చిమాసియాలోని ఇతర దేశాల భూభాగాలను కూడా ఆక్రమించుకోవాలని చూస్తోంది. గాజా నుంచి లెబనాన్‌కు, అటు నుంచి ఇరాన్‌కు యుద్ధాన్ని విస్తరింపజేయడం ద్వారా గ్రేటర్ ఇజ్రాయిల్‌తో బాటు ఈ ప్రాంతంలో తన భౌగోళిక రాజకీయ వ్యూహాన్ని నెరవేర్చుకోవచ్చన్నది అమెరికా పన్నాగం. అవినీతి, కుంభకోణాల్లో పీకల్లోతున కూరుకుపోయిన నెతన్యాహు తన పదవిని కాపాడుకోవడానికి యుద్ధాన్ని ఒక సాధనంగా వాడుకుంటున్నాడు. ఇందుకు లెబనాన్‌ను రెండో యుద్ధ ప్రయోగశాలగా చేసుకున్నాడు. పేజర్లు, వాకీటాకీలను బాంబులుగా చేసుకుని గత వారం ఉగ్రదాడికి తెగబడ్డాడు. ఈ వారం రోజుల్లో పిల్లలు, మహిళలతో సహా 550 మంది అమాయక పౌరుల ప్రాణాలను బలిగొన్నాడు. హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా హత్యతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి. అంతకుముందు ఇరాన్ అధ్యక్షుడు విమాన ప్రమాదంలో మరణించడం వెనుక ఇజ్రాయిల్ హస్తం ఉన్నట్లు అనుమానాలున్నాయి. కొత్త అధ్యక్షుడు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన హమాస్ నేత హనియే హత్య, ఇరాన్ మిత్రులుగా ఉన్న సంస్థలపైన, వ్యక్తులను టార్గెట్‌గా చేసుకుని దాడులు చేసి చంపడం ఇవన్నీ ఇరాన్‌ను కవ్వించే చర్యలే. అయినా, ఇరాన్ రెచ్చిపోకుండా సంయమనం పాటిస్తోంది. అమెరికా, ఇతర పశ్చిమ దేశాల మద్దతుతో దురాగతాలకు పాల్పడుతున్న ఇజ్రాయిల్‌ను కట్టడి చేయాలని ఐరాస భద్రతామండలిని కోరింది.

ఈ ప్రపంచ సంస్థ వార్షిక సదస్సులో నెతన్యాహు మరింత బరితెగించి, యుద్ధాన్ని మరింత విస్తరింపజేస్తానంటూ హూంకరించాడు. ఆ తరువాత కొద్దిసేపటికే హిజ్బుల్లాలకు పట్టు ఉన్న దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయిల్ సైన్యం భీకర వైమానిక దాడులకు దిగింది. తాజాగా భూతల దాడులకు సైతం తెగబడింది. ఏడాది క్రితం తుమ్మితే ఊడే ముక్కులా ఉన్న ఇజ్రాయిల్‌లోని నెతన్యాహు సంకీర్ణ ప్రభుత్వం%%% పాలస్తీనా పౌరులపై దాష్టీకాలను, నిర్బంధాన్ని మరింత పెంచడం ద్వారా హమాస్ దాడులు చేయడానికి పరోక్షంగా పురికొల్పింది. హమాస్ దాడిని సాకుగా చూపి 40 వేల మందికిపైగా అమాయకులైన పాలస్తీనా పౌరులను ఊచకోత కోసింది. ఆకలి, వ్యాధులతో%%% దాదాపు రెండు లక్షల మంది మరణానికి పరోక్షంగా కారణమైంది.

పాలస్తీనా సమస్యకు రాజకీయ పరిష్కారం కనుగొనేందుకు యత్నించకుండా దాడులు, అణచివేత ద్వారా పరిష్కరించుకోవాలని చూడడం అవివేకం. ఆఫ్ఘనిస్తాన్‌లో 20 ఏళ్లపాటు యుద్ధం చేసి చివరికి ఏమీ చేయలేక అక్కడి నుంచి అవమానకరమైన రీతిలో అమెరికా నిష్క్రమించిన వైనం అందరికీ ఎరుకే. వియత్నాంలో అమెరికా చావు దెబ్బ తిన్న అనుభవం ఎవరూ విస్మరించరానిది. ఇప్పుడు ఇజ్రాయిల్‌ను పాలస్తీనాపై ఎగదోసి పశ్చిమాసియాలో తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి అగ్ర రాజ్యం వేస్తున్న ఎత్తులు అరబ్బు దేశ ప్రజలు తిప్పికొట్టక మానరు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పచ్చిమితవాది డొనాల్డ్ ట్రంప్ బాహాటంగానే నెతన్యాహు తరపున వకాల్తా పుచ్చుకుంటుంటే, మరో అభ్యర్థి కమలా హారిస్ మౌనంగా మద్దతు తెలియజేస్తున్నారు. ఒక సార్వభౌమాధికార దేశంపై ఇజ్రాయిల్ దాడి చేస్తే దీనిని ఖండించాల్సిన భారత ప్రధాని నరేంద్ర మోడీ దీనికి భిన్నంగా నెతన్యాహుకు మద్దతుగా మాట్లాడడం దారుణం. ఈ స్థితిలో శాంతి, సంఘీభావ ఉద్యమాలే ఇజ్రాయిల్ దూకుడుకు అడ్డుకట్ట వేయగలిగే అత్యుత్తమ మార్గం. భారత్‌లో వామపక్షాలు అక్టోబరు 7న దేశ వ్యాపితంగా పాలస్తీనా సంఘీభావ దినం పాటించాలని పిలుపునిచ్చాయి. ప్రపంచ వ్యాపితంగా కూడా కార్మిక సంఘాలు సంఘీభావ ఉద్యమాలకు పిలుపునిచ్చాయి. ఈ సంఘీభావ ఉద్యమాలకు ప్రతి ఒక్కరూ బాసటగా నిలవాలి.

కాకరేపుతున్న మూసీ సుందరీకరణ

ఏమైనా ఉంటే లోకల్‌గా మనం.. మనం చూసుకుందామంటున్నారు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేయని కారణంగానే ప్రభుత్వం కక్ష కట్టిందని ఆరోపిస్తోంది బీఆర్ఎస్. దీనికి కౌంటర్ ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్‌పై ఏ పార్టీకి ప్రేమ ఉందో ప్రజలకు తెలుసన్నారు. కక్ష కట్టింది కాంగ్రెసా? బీఆర్ఎస్సా? అని ప్రశ్నించారు.మరోవైపు, కూల్చివేతలను అడ్డుకుని తీరుతామని అంటున్నారు కమలం పార్టీ నేతలు. లక్షన్నర కోట్లతో సుందరీకరణ అవసరమా? అంత బడ్జెట్ భరించే శక్తి రాష్ట్రానికి ఉందా? కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. అక్బరుద్దీన్‌తో కలిసి లండన్ వెళ్లి లండన్ మాదిరి చేస్తామంటే ఎలా కుదురుతుందని ప్రశ్నిస్తున్నారు. రోడ్లు వేసి, నీళ్లు ఇచ్చి, అనుమతులు ఇచ్చిన ప్రభుత్వమే కూలుస్తా అంటే ఎలా అంటున్నారు కిషన్ రెడ్డి. మూసీకి రిటైనింగ్ వాల్ కడితే సరిపోతుదంటున్న కేంద్ర మంత్రి.. కూల్చివేతలను అడ్డుకొని తీరుతామని అంటున్నారు.మూసీ బాధితులకు చంచల్‌గూడలో డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్లను స్థానిక ఎమ్మెల్యే బలాల తనిఖీ చేశారు. అక్కడ ప్రజలకు ఎలాంటి వసతులు కల్పించారన్న దానిపై ఆరా తీశారు. బాధితులందరికి అన్ని వసతులతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలి. అలా కాకుండా ఇల్లు కూలుస్తామంటే ఒప్పుకునేది లేదంటున్నారు.బీఆర్ఎస్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. మూసీ ప్రాజెక్ట్‌పై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు. అసలు కేటీఆర్, హరీష్‌రావుకు మానవత్వం ఉందా? అని ప్రశ్నించారు. ఒక్కసారి నల్లగొండకు వచ్చి ఇక్కడి పరిస్థితులు చూడాలన్నారు. అవసరం లేకున్నా బీఆర్ఎస్ మల్లన్నసాగర్ కట్టిందన్నారు మంత్రి కోమటిరెడ్డి. మీకు గోదావరి నీళ్లు.. మాకు మూసీ నీళ్లా? అని ప్రశ్నించారు. నల్లగొండ జిల్లా అంటే బీఆర్ఎస్‌కు ఎందుకంత కోపమో చెప్పాలన్నారు. బీఆర్ఎస్‌ను ఓడించినందుకు నల్లగొండపై పగబట్టారని ఆరోపించారు. ఇప్పుడు మూసీ అంశం హైదరాబాద్ దాటి.. తెలంగాణ జిల్లాలకు వెళుతోంది. అయినా ప్రభుత్వం ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. మూసీ ప్రక్షాళన చేసి తీరుతామంటోంది. కాని విపక్షాలు మాత్రం పేదలు ఇళ్లు కూల్చితే అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాయి.